## సత్యసాయి జయంతి వేడుకలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువు

- ఏర్పాట్లకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలి
- మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** మానవాళికి మహోన్నత సేవలు అందించి ప్రపంచానికి కలియుగ దైవంగా నిలిచిన భగవాన్ సత్య సాయి బాబా జయంతి వేడుకలపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువైం దని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన పుట్టపర్తిలోని తెదేపా కార్యాలయం నందు మీడియాతో మాట్లాడుతూ, నూతన జిల్లాగా ఏర్పడిన అనంతరం ప్రప్రథమంగా జరుగుతున్న జయంతి వేడుకలను పురస్కరించుకొని ఈ మారు ఘనంగా ఏర్పాట్లు చేసి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాబా మానవాళికి ఉచిత విద్య, వైద్యం, నీరుతో పాటు మరెన్నో సేవలు అందించారని, అలాంటి మహనీయుని జయంతికి దేశవిదేశాల నుండి కోట్లాది మంది భక్తులు కరోనా తరువాత జరుగుతున్న సందర్భంలో విచ్చేసే అవకాశం ఉందన్నారు. అయితే పుట్టపర్తిలో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయని, బాబా వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా ప్రభుత్వం జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో పాటు మౌలిక సదుపాయా ల కల్పనకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కూడా వీటిపై దృష్టి సారించకపోవడం చాలా బాధాకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో బాబా జయంతి వేడుకలకు ప్రత్యేక నిధులు విడుదల చేసి నెలరోజుల ముందు నుండే ఏర్పాట్లపై పర్యవేక్షణ చేసేవారమని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన ప్రభుత్వానికి హితవు పలికారు.


పల్లె రఘునాథ్ రెడ్డి

## నేడు వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తల సమావేశం

**కొత్తచెరువు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువులోని మార్కెట్ యార్డు నందు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాల్గొంటున్నందున మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని వారు తెలియజేశారు.

## డ్రగ్స్ వాడకాల అనర్థాలపై అవగాహన

**శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), అక్టోబర్ 22, ప్రభాతవార్త**

డ్రగ్స్ యువతను తప్పుదోవ పట్టిస్తున్నదన్న ఉద్దేశ్యంతో ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు శనివారం కొత్తచెరువు ఎస్ఐ కె.ఎం.లింగన్న తన సిబ్బందితో శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల, జడ్పిహెచ్ఎస్ స్కూల్, నారాయణ పాఠశాలల యందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత గుట్కా, గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తన భవిష్యత్తును పెడదోవ పట్టిస్తూ ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని, వీటికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దురలవాట్లకు దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, తాము నిర్ణయించుకున్నటువంటి దశా నిర్దేశాలను భవిష్యత్ తరాలకు ఉపయోగ పడేలా, నిదర్శనంగా నిలిచేలా తమ అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. మత్తుకు బానిసలైన విద్యార్థులు తమ జ్ఞాపక శక్తిని కోల్పోవడమేకాకుండా మానసికంగా, శారీరకంగా అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని, తద్వారా రాబోయే రోజులలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తాయని హెచ్చరించారు. అనంతరం "సే నోటు డ్రగ్స్ ఎస్ టు లైఫ్" అన్న గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులతో పాటు హెడ్‌కానిస్టేబుల్ అల్లాబకాష్, కానిస్టేబుల్‌లు జీవ్లానాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగంపల్లిలో చోరీ .. కేసు నమోదు చేసిన పోలీసులు

**గోరంట్ల, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎగువ గంగంపల్లి గ్రామంలో కాపురం ఉంటున్న నారాయణ మ్మ భర్త లేట్ నారాయణస్వామి అను ఆమె 20వ తేదిన ఇంటికి తాళం వేసి సొంత పనుల నిమిత్తం బత్తలపల్లికి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న రూ.44,400 లు నగదుతోపాటు, రెండు జతల బంగారు కమ్మలు, మూడు జతకాళ్లపట్టీలు దొంగిలించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు సిఐ సుబ్బరాయుడు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


తనిఖీ చేస్తున్న పోలీసులు

## శివపురంలో ఇంటింటికీ వైద్య పరీక్షలు

**కనగానపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** మండలంలోని శివపురం గ్రామంలో శనివారం పిహెచ్‌సి డాక్టర్ భాను రేఖ ఆధ్వర్యంలో ఇంటిం టికీ వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహి చారు. సందర్భంగా పిహెచ్‌సి డాక్టర్ భానురేఖ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశ్యంతో ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్‌ను నియమించారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సిహెచ్ఓ కామాక్షి, 104 సిబ్బంది రేఖానాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ భానురేఖ

## నేడు రొద్దం విచ్చేస్తున్న చిత్తూరు జడ్జి రామకృష్ణ

- ఉచిత న్యాయ సలహాలను సద్వినియోగం చేసుకోండి
- ప్రజలు, అర్జీదారులు తరలివచ్చి విజయవంతం చేయండి
- రొద్దం నరసింహులు, కిరణ్‌లు పిలుపు

**రొద్దం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** నేడు చిత్తూరు జడ్జి రామకృష్ణ రొద్దంలో జరుగు ప్రజా ప్రస్థానం, న్యాయ స్థానం చైతన్య యాత్రకు చిత్తూరు జిల్లా రామకృష్ణ ఆదివారం ఉదయం 10 గంటలకు రొద్దం మండల కేంద్రానికి విచ్చేస్తున్నారని, తొలుత మహర్షి వాల్మీకి విగ్రహం వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులనంతరం శ్రీ సాయి విద్యామందిరం స్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జడ్జి రామకృష్ణ హాజరై ప్రజలకు ఉచితంగా న్యాయ సూచనలు, సలహాలు తెలియజేసి అర్జీలను స్వీకరిస్తారన్నారని రొద్దం నరసింహులు, కిరణ్‌లు శనివారం తెలిపారు. కావునా ప్రజలు తరలి వచ్చి ఉచిత న్యాయ సలహాలు, సూచనలు తెలుసుకుని సమస్యల పరిష్కారంపై ప్రజలకు చైతన్యం పర్చటానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు అర్జీదారులకు భోజన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సదా ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలు పిలుపు నిచ్చారు.


రొద్దం నరసింహులు

## జగన్ ప్రభుత్వానికి సమాధి కట్టేరోజులు దగ్గర పడ్డాయి

- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజలు జగన్ ప్రభుత్వా నికి సమాధి కట్టే రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి మండి పడ్డారు. బాబాయి హత్య కేసులో సొంత చెల్లి, సిబిఐ కోర్టులు కూడా జగన్ వైపు వేలెత్తి చూపిస్తుంటే ఇంకా ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక అర్హత జగన్‌మో హన్‌రెడ్డికి ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. శనివారం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షు లు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షులకు సిబిఐ అధికారులకు ఏపిలో ఎదురవుతున్న బెదిరింపుల దృష్ట్యా నిష్పక్షపాత విచారణ ధర్రెక్టు జరుగుతుందని అనిపించడం లేదని ఆయన తెలిపారు. బాబాయి హంతకులతో కుమ్మక్కైన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని ఆయన కోరారు. ఎంపి అవినాష్‌రెడ్డి తన అనుచరులై న శివశంకర్‌రెడ్డి ద్వారా చంపించినట్లు అనుమానాలు ఉన్నాయని, సిబిఐ ఇన్‌చార్జి సిటీలో స్వయంగా పేర్కొనడంతో తాడేపల్లిలో ప్రకంపనలు మొదల య్యాయని ఆయన తెలిపారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి 43 నెలలైనా ఇంత వరకు నింధితులను పట్టుకోలేక పోవడం విచారణలోరాష్ట్ర ప్రభుత్వ సహకరించకపోవడం ముద్దాయిలకు ఏపి పోలీస్ వ్యవస్థ అండగా నిలవడం సిపిఐ విచారణ కోరుతూ కోర్టులో వేసిన పిటిషన్‌ను జగన్‌రెడ్డి వెనక్కు తీసుకోవడం వంటి ఘటనలన్నీ కేసులో జగన్‌రెడ్డి ప్రమేయాలను ఎత్తి చూపుతున్నాయన్నారు. నేరస్తులతో కుమ్మక్కైనందున సీఎం తక్షణమే రాజీనామా చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అటవీక. రాక్షస, పరిపాలన రాజ్యమేలుతుందని మండి పడ్డారు. హత్య కేసు ముద్దాయిలను పట్టుకోవాలని ఆలోచన ఏపి ప్రభుత్వానికి లేదని జగన్‌రెడ్డి చెల్లెలు వివేకానంద రెడ్డి కుమార్తె సునీత సుప్రీం కోర్టులో పిల్ దాఖలు చేసిందని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపైన నమ్మకం లేదని చెల్లి తన తండ్రి కేసు వేరే రాష్ట్రానికి బదిలీ కోరడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంకా సామాన్యులకు ఏ విధంగా ఈ ముఖ్యమంత్రిపై నమ్మకం ఎలా ఉంటుందని ఆయన తీవ్రంగా విమర్శించా రు. అకాల వర్షంతో రాష్ట్రంలో పంటలను నష్టపోయి రైతులు రోడ్డున పడితే కనీసం వారి గురించి ఒక్క మాట కూడా మాట్లాడని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కలిస్తే మీకెందుకు మింగుడు పడటం లేదు, ఎవరికి అర్థం కావడం లేదని ఆయన అన్నారు. జగన్ ప్రభుత్వం చేసే అవినీతిని, అంతమొంధజంచి, మీ పాలనను గద్దె దించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, రొళ్ల మండలం కన్వీనర్ దాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, బాలికలపై జరిగే నేరాలపట్ల అప్రమత్తంగా ఉండండి

-మహిళా పోలీసులతో సమావేశంలో సీఐ వి.హరినాధ్

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, బాలికలపై జరిగే నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాధ్ సూచించా రు. పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆయన ఎస్ఐ టి.పి.వెంకటస్వామితో కలిసి మహిళా పోలీసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పోలీస్ వ్యవస్థలో మహిళా పోలీసులు కూడా అంతర్భాగమని పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా పనిచేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవాభావంతో విధులు నిర్వహించాలని, కేటాయించిన సచివాలయాల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, గ్యాంబ్లింగ్, గుట్కా, కర్నాటక మద్యం అమ్మకాలు, నాటుసారా తయారీ, విక్రయాలపై అప్రమత్తంగా ఉంటూ సమాచారాన్ని పై అధికారులకు తెలియజేయాలన్నారు. భార్యభర్తల మధ్య చిన్న చిన్న మనస్పర్థలవల్ల వచ్చే గొడవలను తెలుసుకొని వారికి కౌన్సిలింగ్‌చేసి కుటుంబాలను చక్కదిద్దాలన్నారు. దిశా యాప్‌వల్ల కలిగే ప్రయోజనాలు, ఫేక్‌లోన్ యాప్‌వల్ల ఎలా నష్టపోతారు, డయల్ 100, 1098 సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ శాఖలోవున్న విధులన్నింటినీ తెలుసుకోవాలని సూచించారు.


మహిళా పోలీసులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణం వేగవంతం చేయండి

-ప్రత్యేక సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ వై.భాగ్యరాజ్


సమావేశంలో మాట్లాడుతున్న పంచాయతీరాజ్ ఎస్ఈ వై.భాగ్యరాజ్

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** గ్రామ, వార్డు సచివాలయాలు, ఆర్బీకేలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణాలను వేగవంతం చేసి 2 నెలల్లో పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఎస్ఈ వై.భాగ్యరాజ్ సూచించారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ నవంబర్‌లో పెండింగ్ బిల్లులన్నీ మంజూరు అవుతాయని ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలుంటే మండల ఇంజనీర్లు, ఎంపీడీఓల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. జరిగిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు రికార్డు చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈఈ అరుణ్‌కుమార్, ఎంపీడీఓలు అమృత్‌రాజ్, శ్రీనివాసులు, చంద్రమౌళి, మండల ఇంజనీర్లు మధుసూదన్‌రావు, మణిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## పప్పు సెనగ విత్తన పంపిణీ ప్రారంభం

**రొద్దం, అక్టోబర్ 22 ప్రభాతవార్త) :** మండలంలో నల్లరేగడి భూములు ఉన్న రైతులకు ప్రభుత్వ 25 శాతం సబ్సిడితో పప్పు సెనగ విత్తనాలను పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఎంపిపి చంద్రశేఖర్ శనివారం ప్రారంభించి రైతులకు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న నల్లరేగడి భూములు కలిగిన ఆసక్తి గల రైతులు సబ్సిడి పప్పు సెనగ విత్తనాలను తీసుకెళ్లి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద డైరెక్టర్ బి. నారాయణరెడ్డి, వ్యవసాయ అధికారి నివేదిత, ఏఈవో అజాద్, వీహెచ్ ఏ కవిత, కన్వీనర్ తిమ్మయ్య రైతులు పాల్గొన్నారు.


పప్పు సెనగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న

## దియాను దేవుడు బాగు చేశాడు

- ప్రభుత్వ విప్ కాపు


చిన్నారి దియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

**గుమ్మఘట్ట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం జె.వెంకటాంపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రముఖ పత్రిక విలేకరి ఓబులేష్ చిన్న కుమార్తె దియా పాప పుట్టుకతోనే గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా శస్త్ర చికిత్స కోసం విప్ కాపు రామచంద్రారెడ్డి డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలుచేసి వ్యక్తి గతంగా సుమారు లక్ష రూపాయల చెక్కును అందించి కుటుంబాన్ని ఆదుకున్నారు. ప్రస్తుతం దియా పాప ఆరోగ్యంగా ఉండటంతో విప్ కాపు రామచంద్రారెడ్డి పరామర్శించి ఆనందం వ్యక్తం చేశారు.

## ఆల్ట్రా విజన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- 110మందికి కంటి వైద్య పరీక్షలు

**గోరంట్ల, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో వెలసిన వైఎస్ఆర్ దుద్దుకుట అల్ట్రా విజన్ కంటి వైద్య శిభిరం చైర్మన్ బొగ్గు సురేష్ ఆధ్వ ర్యంలో కంటి వైద్య నిపుణులు మండలం లోని గౌనివారి పల్లి గ్రామంలో శనివారం ఉచితంగా కంటి వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పేద ప్రజలు కంటి సమస్యలతో బాధపడుతున్న సందర్భంగా 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 55 మంది కంటి వ్యాధితో బాధపడుతున్న సందర్భంగా వారికి శస్త్ర చికిత్సలు అవసరం కావడంతో పుట్టపర్తిలో ఉన్న అల్ట్రా విజన్ కంటి వైద్యశిభిరంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలారి నాగరాజు, సర్పంచు ప్రభావతి ఆది, ఎంపిటిసి సుకన్య విజయసింహారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, వారితోపాటు కంటి వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఉపాధ్యాయ పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోండి

- తహశీల్దారు రంగనాయకులు

**గోరంట్ల, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** ఉమ్మడి అనంతపురం, కడప కర్నూలు పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎన్నుకోబడిన శాసనమండలి సభ్యులు వెన్నపూస గోపాల్‌రెడ్డి, కత్తినరసింహారెడ్డి 29/3/2023న పదవీ విరమణ చేయబోతున్నారని తహశీల్దారు రంగనాయకులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల నిమిత్తం మేరకు 1/11/2022 తేదిన ప్రతిపాదికగా కొత్తగా పట్టభద్రులు, ఓటరు నమోదు జాబితాను తయారు చేయాలని పట్టభద్రుల ఓటరు జాబితాలో నమోదు కొరకు 31/10/2019కి మును ఉత్తీర్ణులైన భారతదేశంలో గుర్తింపు పొందిన ఏదైనా విశ్వవిద్యాలయం సంస్థ, ఏదైనా డిగ్రీ తత్సమాన అర్హత గల డిప్లమో పొందిన స్థానికంగా ఉన్న భారతీయ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఇందు కొరకు ఫారం-18 నుంచి డిగ్రీ, డిప్లమో పట్టాను ఏదైనా గెజిటెడ్ అధికారి చేత అటాస్టెడ్ చేయించి ఓటరు కార్డు జెరాక్స్‌తో జతపరిచి సమర్పించాలని పెనుకొండ రెవెన్యూ డివిజన్‌లోని మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఉపాధ్యాయులు జాబితా ఓటరు నమోదు కొరకు 1/11/2022లో ఆరు సంవత్సరాలలోపు మొత్తం కనీసం మూడు సంవత్సరాల ఉన్నత పాఠశాల, ఆపై ఉన్న ఉన్నత విద్యా సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులు ఫారం-19 పూరించి నిర్ణతపై అధికారితో సర్వీసు సర్టిఫికెట్ పొందాలని స్థానిక నివాస ధృవీకరణ కొరకు ఓటరు కార్డు, ఆధార్‌కార్డు జతపరచాలని అర్హత కలిగిన ప్రతి ఒక్క పట్టభద్రులు ఉపాధ్యాయుల ఓటరు నమోదు చేసుకుని ప్రజాస్వామ్యంను బలోపేతం చేయాలని దరఖాస్తులు స్వీకరించడానికి ఆఖరు తేది 7/11/2022 తహశీల్దారు కార్యాలయంలో ఉచితంగా అందజేస్తామని ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం 23/11/2022 ప్రతి మండల కేంద్రంలో తహశీల్దారు, ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు

## కొండపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

**కనగానపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** మండలంలోని కొండపల్లి గ్రామం లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని మండల వైకాపా కన్వీనర్ మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జడ్పిటిసి మారుతిప్రసాద్, ఎంపిపి భాగ్యమ్మలతో కలిసి ఆయన మాట్లాడుతూ.. మూడున్నర సంవత్సరాల కాలంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన పత్రాలను లబ్ధిదారులకు కన్వీనర్ అందించారు. అలాగే ఏదైనా పథకాలు అందకుండా ఉంటే తక్షణమే పరిష్కరిస్తామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పుల్లారెడ్డి వైకాపా నాయకులు తగరకుంట వెంకటరాముడు, బ్యాళ్ల ఆంజినేయులు, శ్రీరాములు, సచివాలయ సిబ్బంది మల్లికార్జున, పుండరీ కాక్షరెడ్డి, మూర్తి, నరసింహమూర్తి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


లబ్ధి పొందిన పత్రాలను లబ్ధి దారులకు అందిస్తున్న వైకాపా నాయకులు

## హిందూ ధార్మిక శక్తిని పెంచడమే వీహెచ్‌పీ, భజరంగదల్ లక్ష్యం

-ఆలయాలు, భూములను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనదే

-సమావేశంలో వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

హిందూ ధార్మిక శక్తిని పెంచడమే విశ్వ హిందూ పరిషత్, భజరంగదల్ లక్ష్యమని ఆలయాలు, మఠాలు, భూములను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక గవిమఠంలో శనివారం వీహెచ్‌పీ, భజరంగదల్ పట్టణ సమావేశం విశ్రాంత కస్టమ్స్ అధికారి వెంటకస్వామి అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించి 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పలువురిని వీహెచ్‌పీలోకి ఆహ్వానించిన ఆయన పలువురికి బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో సేవా ప్రముఖ్ రామ్మూర్తి, భజరంగదల్ రాష్ట్ర సప్తహి కన్వీనర్ కసాపురం రవి, ఎర్రిస్వామి, విక్రమ్ తదితరులు పాల్గొనగా కె.రామాంజినేయులుకు భజరంగదల్ ప్రఖండ సహ కార్యదర్శిగా, కె.సాయికిరణ్‌కు ఉరవకొండ నగర సహస సంయోజక్‌గా బాధ్యతలు అప్పగించారు.

## నీటిబోరు కోసం ముస్లింలు ఎమ్మెల్యేకు వినతి


పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**యాడికి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** యాడికి పట్టణం కోనరోడ్డులో నిర్మించిన ఈద్గా షాదిఖానాలో బోరు వేయిం చాలని స్థానిక ముస్లింలు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని కోరారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం యాడికిలోని కోటవీధి, టీచర్స్ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అమలైన విధానాన్ని వివరించారు. స్థానిక మసీదు, దాతల సహకారంతో కోనరోడ్డులో నూతన ఈద్గా షాదిఖానా (ఫంక్షన్‌హాల్)ను నిర్మించుకోవడం జరుగుతోందని అయితే నీటి వసతి కోసం బోరు మంజూరు చేయాలని కొందరు ముస్లింలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే చూస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బొంబాయి రమేష్, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి, బాలరమేష్, తహశీల్దార్ అలెగ్జాండర్, ఎంపిడిఓ వెంకటేష్, సర్పంచు అనురాధ, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసిలు వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామ్మోహన్, వార్డు సభ్యులు తిరుపతి, బాలపెద్దయ్య, శ్రీధర్, రామచంద్రయ్య, వెంకటరాముడు, పందు శ్రీరాములు, చౌదరి, శివప్రసాద్, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

## పర్యవరణ పరిరక్షణలో మొక్కలు పాత్ర ఎంతో కీలకం

- నగర మేయర్ మహ్మద్ వసీం

**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** పర్యవరణ పరిర క్షణలో మొక్కలు పాత్ర ఎంతో కీలకమని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నా రు. నగరంలోని 35వ డివిజన్ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, స్థానిక కార్పోరేటర్ కొండ్రెడ్డి రాధాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడు తూ.. నగరంలో పచ్చదనం పెంచే దిశగా తమ పాలక వర్గం కృషి చేస్తున్నా మన్నారు. భిష్యత్తు తరాలకు మనం అందించే ఆస్తి ఏదైనా ఉంది అంటే అది పర్యవరణం మాత్రమే అన్నారు. నగరంలో చెట్లు నాటడంతో పాటు వాటిని సంరక్షణకు ప్రజలసహకారంకూడా అందించాలనికోరారు. రామ్‌నగర్ 80అడుగుల రోడ్డు డివైడ్ మధ్యలో 35వ డివిజన్ ఆధ్వర్యంలో కార్పోరేటర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, నాయకులుకొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, షేక్‌ఖాజా, లోక్‌నాథ్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, కృష్ణ, వెంగమునిరెడ్డి, బీమ్‌రెడ్డి, డిఇ రామ్‌ప్రసాద్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మొక్కలకు నీరు పోస్తున్న మేయర్ వసీం

## పీఏబీఆర్ నుండి భారీగా తగ్గిన అవుట్ ఫ్లో..!

-5 స్పిల్‌వే గేట్ల ద్వారా 8,370 క్యూసెక్కుల విడుదల

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** పెన్నహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పీఏబీఆర్) నుండి అవుట్ ఫ్లో భారీగా తగ్గింది. శనివారం 5 స్పిల్‌వే గేట్ల ద్వారా 8,370 క్యూసెక్కుల నీటిని దిగువన నదిలోకి విడుదల చేస్తున్నట్లు డ్యాం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సి.గుర్రయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బి.లక్ష్మీదేవి, హెచ్.గంగమ్మ, కె.ఫాతీమ తెలిపారు. ప్రస్తుతం డ్యాంలో 5.27 టీఎంసీల నీరు నిలువ ఉండగా ఎగువనున్న పేరూరు డ్యాం నుండి 8,500 క్యూసెక్కుల నీరు పీఏబీఆర్‌కు చేరుతోందన్నారు. డ్యాం నుండి మొత్తం అవుట్ ఫ్లో 9,910 క్యూసెక్కులు ఉందన్నారు. 5 స్పిల్‌వే గేట్ల ద్వారా 8,370 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి అనంతరం 800 క్యూసెక్కులు, తాగునీటికి 55 క్యూసెక్కులు, కుడి కాలువ ద్వారా 670 క్యూసెక్కుల నీరు వెళుతోందని వారు వివరించారు.

## చోరీ జరిగిన 5 రోజుల్లోపే కేసు ఛేదింపు.. ఒకరి అరెస్టు

రూ.3.27 లక్షల విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

- జిల్లాఎస్పీ ఆదేశాలతో డిఎస్పీ, సిసిఎస్ డిఎస్పీలు వివరాల వెల్లడి


స్వాధీనం చేసుకున్న వాటిని పరిశీలిస్తున్న పోలీసులు

**అనంతపురం క్రైం, అక్టోబర్ 22 ప్రభాతవార్త**

అనంతపురం ఆర్‌కె నగర్‌లోని తాళం వేసిన ఓ ఇంట్లో జరిగిన చోరీ కేసును 5 రోజుల్లోపే స్థానిక త్రీ టౌన్ అండ్ సిసిఎస్ పోలీసులు ఛేదించారు. ఒకర్ని అరెస్టు చేశారు. చోరీకి గురైన 3.27 లక్షల విలువ చేసే బంగారు, వెండి సొత్తులను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు ఈ చోరీ కేసు ఛేదింపునకు సంబంధించిన వివరాలను అనంతపురం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, సిసిఎస్ డిఎస్పీ ఎస్.మహబూబ్ బాషాలు సంయుక్తంగా వెల్లడించారు.

**నింధితుడి వివరాలు :** కాయల మణికుమార్ అలియాజ్ లక్ష్మి అలియాజ్ మణి వయస్సు 24 సం.గన్నేవారిపల్లి కాలనీ, తాడిపత్రి పట్టణం.

**స్వాధీనం చేసుకున్నవి :** నల్లపూసల బంగారు తాళిబొట్టు, నాలుగు జతల బంగారు కమ్మలు, 11 వెండి కాయిన్స్, వెండి ఆగర్‌బత్తి స్టాండ్, రెండు వెండి కాళీ మెట్టెలు, 04 రిస్ట్ వాచ్‌లు మొత్తం వీటి విలువ రూ.3,27,000 ఉంటుంది.

**నేపథ్యం:** ప్రస్తుతం అరెస్టు అయిన మణికుమార్‌కు తల్లిదండ్రులు ఇద్దరు చనిపోయారు. ఆ తర్వాత అనంతపురం పట్టణంలో డ్రైవింగ్‌కి వెళ్తూ తాగుడు, జూదం, తదితర చెడు అలవాట్లకు బానిసయ్యాడు. తన వ్యసనాలు తీర్చుకునేందుకు సరిపడా సంపాదన లేకపోవడంతో దొంగతనాలు చేయాలని అనుకున్నాడు. ఈ క్రమంలో 17/10/2022 రాత్రి స్థానిక ఆర్‌కె నగర్‌లో తాళం వేఇసన ఓ ఇంటిలో చోరీకి పాల్పడ్డాడు.

**అరెస్టు :** జిల్లా కేంద్రంలో జరిగిన ఈ చోరీ కేసును త్వరితగతిన ఛేదించాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేయడంతో ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, సిసిఎస్ డిఎస్పీ ఎస్.మహబూబ్ బాషాల పర్యవేక్షణలో స్థానిక త్రీ టౌన్ సిఐ కత్తి శ్రీనివాసులు, ఎస్సైలు వలి బాషా, రంగడు యాదవ్, సిబ్బంది ఎఎస్ఐ చౌదరి, హెడ్ కానిస్టేబుళ్ల నరసింహులు, శివ, శ్రీధర్ ఫని, మల్లికార్జున కానిస్టేబుళ్లు ఫరూఖ్, ఆసిఫ్‌లు బృందాలుగా ఏర్పడి ఇదే పనిలో నిమగ్నమయ్యారు. పక్కా రాబడిన సమాచారం మేరకు స్థానిక గుత్తి రోడ్డులోని మార్కెట్ యార్డు దగ్గర ఇతనిని అరెస్టు చేశారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు

**కొత్తచెరువు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువులోని నారాయణ పాఠశాల యందు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో దీపావళి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్, రీజనల్ ఇన్‌చార్జ్ గురు ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు దీపావళి పర్వదినం యొక్క విశిష్టతను తెలియజెప్పారు. అలాగే దీపావళి రోజున టపాసులు పేల్చడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

06ATP27_06ATP27.qxd 22-10-2022 PM 08:38 Page 1



# తవ్వకాలు చేపట్టాలి

- పురావస్తు శాఖకు మైనస్వామి వినతి



శాసనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**పెనుకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** విజయనగర సామ్రాజ్య రెండో రాజధాని పెనుకొండ పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీలో సతిస్మారకశిల దొరికిన పరిసరాల్లో రాష్ట్ర పురావస్తు శాఖ తవ్వకాలు చేపట్టాలని చారిత్రక పరిశీలకుడు మైనస్వామి విజ్ఞప్తి చేశారు. ఇంటి నిర్మాణం కోసం తవ్వినప్పుడు క్రీ.శ.15వ శతాబ్దం నాటి స్మారక శిల బయట పడిన ప్రదేశాన్ని పెనుకొండ విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులతో కలిసి-మైనస్వామి సందర్శించారు. వీరగల్లులు, సతి స్మారక శిలలు శివాలయంలోపల లేదా పరిసరాల్లో ఎక్కువగా ఉంటాయి. యుద్ధంలో మరణించిన వీరుల, గ్రామ-నగర రక్షణ విధుల్లో భాగంగా జరిగిన పోరాటంలోప్రాణాలు పోగొట్టుకున్న వారి జ్ఞాపకార్థం వీరగల్లులను ప్రతిష్టించి వాటిపై శాసనాలు చెక్కిస్తారని చరిత్ర పరిశోధకుడు వివరించారు. పోరాటంలో మరణించిన వీరుని భార్య సతీసహగమనం ద్వారా భర్త చితి మంటల్లోకి దూకి ప్రాణత్యాగం చేసిన వీరవనిత స్మృతి కోసం వెలసిందే. పెనుకొండలో లభించిన సతి స్మారక శిల అని మైనా స్వామి తెలిపారు. సతి శిలలు-అరుదుగాఉంటాయని ఆయన అన్నారు. తవ్వకాలు జరిపితే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు.

**శాసనంలో 3 భాషలు :** పెనుకొండలోదొరికిన సతి స్మారక శిల క్రీ.శ.1433 ప్రమాదీచ సంవత్సరానికి చెందినదని, అందులో సంస్కృతం, కన్నడ, తెలుగు భాషలుండడం అరుదైన విషయమని మైనాస్వామి చెప్పారు. నమస్తుంగ శరశ్చంద్ర, చారవే అనే శివస్తుతి సంస్కృతి శ్లోకంతో శాసనం మొదలైంది. శాసనంలోని భాషలు, పదాలు ఆసక్తిగా ఉన్నాయి. విజయనగర సామ్రాజ్యాన్ని రెండవ దేవరాయలు (క్రీ.శ1424-1446)పాలిస్తున్న కాలంలోసంస్కృతం, తెలుగు, కన్నడం, భాషలకు విశేష ఆదరణ లభించినట్లు శాసనం ద్వారా తెలుస్తుందని, పరిశోధకుడు విశ్లేషించారు. సతిశిలను మ్యూజియంలో భద్ర పరచాలని ఆయన కోరారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగతుంది



క్రీడాకారులతో ఎంఈఓ తదితరులు

**బత్తలపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** విద్యార్థులు క్రీడలలో రాణించినట్లయితే వారిలో మానసిక ఉల్లాసం కలిగి విద్యపై మక్కువ చూపుతారని ఎంఈఓ చాముండేశ్వరి అన్నారు. శనివారం మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్ పోటీలను నిర్వహించారు. అందులో మండల స్థాయి ఆటల పోటీల సెలక్షన్స్ జరిగాయి. కబడ్డీ, టెన్నికాయిట్, బాల్ బాడ్మింటన్, షటిల్ బాడ్మింటన్,అథ్లెటిక్స్ లో అండర్ 14, అండర్ 17 విభాగాల్లో బాల, బాలికల సెలక్షన్స్ నిర్వహించారు. వీరిలో నుండి నియోజకవర్గ స్థాయి క్రీడాకారులను ఎంపికచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీరాములు, మండల కోఆర్డినేటర్,పిఈటి లక్ష్మినారాయణ, పిడిలు సువర్ణ, మారుతి, లాల్‌బాషా, కబడ్డీ కోచ్ రామయ్య, వైకాపా నాయకులు బండి వీరనారప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోండి

**బత్తలపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** దీపావళి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన టపాసుల విక్రయ కేంద్రాలలో ఎటువంటి ప్రమాదాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ శ్రీహర్షలు విక్రయధారులకు సూచించారు. శనివారం మండలేంద్రంలోని ధర్మవరం రోడ్డులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన టపాసుల విక్రయ కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టపాసుల కేంద్రం వద్ద ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా బకెట్లలో నీళ్ల, ఇసుకను నిల్వ వుంచుకోవాలన్నారు. అంతేకాక చుట్టుపక్కల ఎటువంటి వ్యక్తులైనా బీడీలు, సిగరెట్లు తాగకుండా చూసుకోవంతో పాటు నో స్మోకింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కోవిడ్ నిబంధనలను పాటించాలన్నారు. టపాకాయలను ప్రజలు రాత్రి 8 గంటల నుండి 10 గంటలలోపు కాల్చుకోవాలన్నారు.

# ఈ యేడు ఖరీఫ్‌లో వేరుశనగ దిగుబడి అంతంత మాత్రమే



పంటకోత ప్రయోగాలలో పాల్గొన్న ఎంపిపి గుర్రం వనజ

**బత్తలపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** ఈ యేడు ఖరీఫ్ సీజనులో రైతులు సాగుచేసిన వేరుశనగ పంటలో దిగుబడి నామమాత్రంగానే నమోదవడం చూస్తుంటే ప్రభుత్వమే రైతులను ఆదుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఎంపిపి గుర్రం వనజ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సంజీవపురం పంచాయితీలోని రైతు రామక్రిష్ణమ్మకు చెందిన 273/1లో ఏఎస్ఓ లక్ష్మినరసింహాశర్మ ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఎంపిపితో పాటు జిల్లా ముఖ్య ప్రణాళికా కార్యాలయం నుండి గణాంక శాఖ అధికారి రమేష్‌తో పాటు వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డిలు పాల్గొని పంటకోత ప్రయోగాలను పరిశీలించారు. 5ఇంటు5 నిష్పత్తిలో నిర్వహించిన ప్రయోగాలలో 1.100కేజీల దిగుబడి వచ్చింది. ఈ కార్యక్రమంలో విఏఏ నిఖిత, విహెచ్ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన



అవగాహన కల్పిస్తున్న టీడీపీ నాయకులు

**అగళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమ అవగాహన కార్యక్రమాన్ని జడ్పిటిసి ఉమేష్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. డిగ్రీ, డిప్లమో ఉత్తీర్ణులైన వారు ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, పట్టభద్రులు కూడా 2019లో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఓటరు నమోదు ఆన్‌లైన్‌లోగాని, ఆఫ్‌లైన్‌లో గానీ చేసుకోవాలన్నారు. వచ్చే నెల 7వ తేది వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉందన్నారు. పట్టభద్రులైన వారు తమ కాన్వకేషన్, ఆధార్, ఓటరు ఐడి, పాస్‌ఫోటోతో దరఖాస్తును భర్తీ చేసి గెజిటెడ్ అధికారులతో సంతకం చేయించి ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్యాక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కన్వనర్ కుమారస్వామి, మాజీ మండల ఉపాధ్యక్షులు మల్లేష్ ఉన్నారు.

# సర్పంచుల సమస్యలను పరిష్కరించండి

**అమరాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయ ఆవరణం నందు సర్పంచులు తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ పరంగా వచ్చే నిధులు కేటాయింపులో అత్యధికంగా కోతలు ప్రభుత్వం విధిస్తున్నట్లు తక్షణం తమకు న్యాయం చేయాలని ఎంపిడివో మునిస్వామికి వినతి సమర్పించారు.



సర్పంచులు ఎంపిడిఓ కు వినతి దృశ్యం

# ఇన్‌పుట్ ఇన్సురెన్స్ రావాలంటే ఈక్రాప్ బుకింగ్ తప్పనిసరి

- 92 శాతం మండలంలో క్రాప్ బుకింగ్ చేశాం- ఏఓ శేఖర్ నాయక్



రైతుల పొలాల్లో రైతులతో మాట్లాడుతున్న ఏఓ

**అగళి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** ఇన్‌పుట్ సబ్సిడి కానీ, ఇన్సురెన్స్ కానీ తప్పనిసరిగా రైతులకు చేరాలంటే వారు సాగు చేసిన పంట వివరాలను క్రాప్ బుకింగ్‌లో నమోదు చేసుకోవాలని ఏఓ శేఖర్ నాయక్ తెలిపారు. మండలంలో గత 15 రోజులుగా రైతు భరోసా కేంద్రాల ఉద్యోగులు, ఏఈఓలు హార్టికల్చర్ అసిస్టెంట్లు, రైతుల పొలాలకు వెళ్లి క్రాప్ బుకింగ్ చేసుకొచ్చారని, ఇప్పటికీ మండలంలో 92 శాతం రైతులకు క్రాప్ బుకింగ్ చేసినట్లు తెలిపారు. వీరి వెంట కార్యదర్శి నరసింహామూర్తి, ఏఈఓ చంద్ర, రంగనాథ్ తదితరులు ఉన్నారు.

# తేదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయండి

- జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్



ఓటరు జాబితాను చూపుతున్న టీడీపీ నేతలు

**గుడిబండ, అక్టోబర్ 22 ప్రభాత వార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి సభ్యులుగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపుకు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి ఆదేశాల మేరకు భైరేపల్లి గ్రామంలోఓటర్ల జాబితాలో పేరు నమోదు కొరకు దరఖాస్తులను తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఈరన్న నుంచి 8 అప్లికేషన్లను తీసుకోవడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఓటరు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ప్రకాష్, పంచాయితీ కోఆర్డినేటర్ సిటీ స్వామి, పిసి గిరి, రంగప్ప, కెకె పాళ్యం నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రంగనాథస్వామి, ఆంజనేయస్వామి జలధి ఉత్సవాలు



స్వామి వారిని వెండ రథంపా ఊరేగింపు దృశ్యం

**అమరాపురం, అక్టోబర్ 22 ప్రభాత వార్త :** శ్రీ రంగనాథస్వామి, ఆంజనేయ స్వామి జలధి ఉత్సవాలను నాచేపల్లి గ్రామం నందు గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో శనివారం వైభవంగా నిర్వహించారు. మొరుబాగల్ గ్రామంలోని చెరువు దాదాపు41 సంవత్సరాల పై బడి భారీ వర్షం కారణంగా నిండి మరువ పారుడటంతో నాచేపల్లి రంగనాథస్వామి, వీర్జనపల్లి ఆంజనేస్వామి ఉత్సవ విగ్రహ మూర్తులను వెండిరథంపై ఏర్పాటుచేసి భక్తి శ్రద్ధలతో నాచేపల్లి నుంచి మొరుబాగల్ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామి వార్ల ఉత్సవమూర్తులను చెరువులో గంగాదేవి మాత పూజా కార్యక్రమాన్ని గ్రామ పెద్దల సమక్షంలో భక్తి శ్రద్దలతో నిర్వహించి, సాంస్కఋుతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి చెరువు మరువ ప్రాంతంలో విశేష పూజలు నిర్వహించారు. అందులో భాగంగా ప్రతి ఇంటి నుంచి హారతలు నిర్వహించి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాచేపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

# ఈ క్రాప్ బుకింగ్ నమోదును తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు



వ్యవసాయ పొలాలను పరిశీలించిన అగ్రికల్చర్ ధికారులు

**అమరాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** మండలంలో ఖరీఫ్ సీజన్ 2022 జరుగుతున్న ఈ క్రాప్ నమోదు ప్రక్రియను వ్యవసాయ సహాయ సంచాలకులు కృష్ణామీనన్, స్థానిక వ్యవసాయ అధికారి మంజునాథ్‌లు శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈక్రాప్ బుకింగ్ నమోదును వందశాతం పూర్తి చేయాలని ఈకే వైసీ పురోగతిని స్థానిక అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారులు, సహాయ వ్యవసాయ సిబ్బంది, ఆలుదపల్లి హాలుకూరు రైతు భరోసా కేంద్రాల్లో చేసిన పంట నమోదును ఈ సందర్భంగా తనిఖీ నిర్వహించారు.

# పట్టణ ప్రణాళిక పట్ల అవగాహన



సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గుత్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించబోయే నిర్మాణాలకు, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాల పట్ల శనివారం రీజనల్ డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ టౌన్‌ప్లానింగ్ అధికారి దేవికుమారి ఆధ్వర్యంలో అవగాహనతో పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తి, గుత్తిఆర్ఎస్, చెట్నేపల్లి, సూరసింగనపల్లి, తదితర ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని, అదేవిధంగా అనుమతి పొందిన ప్రణాళిక కంటే విరుద్దంగా నిర్మిస్తున్న నిర్మాణాలను సైతం ఆపివేయాలన్నారు. చట్ట ప్రకారం తీసుకోవాల్సిన చర్యల గురించి టౌన్‌ప్లానింగ్ కార్యదర్శులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ ఓంకార్, టిపిఎస్ అబ్దుల్‌సత్తార్, టిపిడిఓ తమీమ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకన్యకాపరమేశ్వరికి ప్రత్యేక పూజలు

**గుత్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీవాసవికన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి శ్రీచక్రషోడోపచారపూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 102 మంది మహిళలు లలితా త్రిపురసుందరికి ప్రత్యేక పూజలు గావించారు. ఈ పూజల్లో 102 చక్రాలు వుంచి పంచామృతాభిషేకాలు, సుగంధద్రవ్యాలతో ప్రధాన అర్చకులు వాసుదేవాచార్యులు పూజలు గావించారు. ఈ కార ్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి, ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



అమ్మవారి పూజకు హాజరైన మహిళలు

# నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం..!

-అమరావతి రైతుల పాదయాత్రకు అడ్డంకులు సృష్టించడం సిగ్గుచేటు

-వ్యవసాయ కనెక్షన్లకు మోటార్లు బిగించడాన్ని ఉపసంహరించుకోవాలి

-విలేఖరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాత వార్త :** భారీ వర్షాలకు నష్టపోయిన రైతులు, వరద ముంపు బాధితులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ విమర్శించారు. శనివారం ఆయన ఉరవకొండలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. భారీ వర్షాలతో వేరుశెనగ, మిరప, పండ్ల తోటలకు పెద్దఎత్తున నష్ట వాటిల్లిందని వాణిజ్య పంటలకు ఎకరాకు 25వేలు, పండ్లతోటలకు ఎకరాకు 50వేల రూపాయలు పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. గత 30 నుండి 40 సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేనివిధంగా జిల్లాలో చెరువులు, కుంటలు నిండి మరువ పారాయని అనంతపురం నగరంలో మోకాళ్లెత్తు నీరు వచ్చాయంటే వర్షాల తీవ్రత ఎంత ఉందో చెప్పవచ్చన్నారు. అయితే వరద బాధితులను ఆదుకొని వారికి తిండి గింజలు, నగదు సాయం చేయడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పంటనష్టంపై సీపీఐ బృందం అధ్యయనం చేసి సదస్సును నిర్వహించిందని అయితే ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్రలో ఉందన్నారు. ఈ-క్రాప్, ఈకేవైసీలు ఎక్కడో కూర్చొని చేయకుండా క్షేత్రస్థాయికి వెళ్లి చేపట్టాలన్నారు. రైతులు, వరద బాధితులను ఆదుకోవాలని మిలిటెంట్ ఉద్యమం చేస్తామన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించడం అంటే రైతుల మెడకు ఉరితాళ్లు బిగించడమే అవుతుందన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు తరిమికొట్టడానికి సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు.

**సీనియర్ నేత శివన్నను పరామర్శించిన జిల్లా నాయకులు :** కాగా ఇటీవల కాలికి ఆపరేషన్ చేయించుకొని ఇంటికి వచ్చిన పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.శివన్న ఇంటికి వెళ్లిన జిల్లా కార్యదర్శి సి.జాఫర్, జిల్లా నాయకులు మల్లికార్జున, నారాయణస్వామి, స్థానిక నాయకులు మల్లికార్జున, వన్నూరుసాబ్, ఉస్మాన్, మనోహర్, పెన్నోబిలేసు తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.

# హంద్రీనీవా కాలువకు నీటి విడుదల నిలిపివేత..!

-భారీ వర్షాల నేపథ్యంలో కాలువ భద్రత దృష్ట్య ప్రభుత్వ నిర్ణయం

-కరెంటు బిల్లులు పేరుకుపోతాయన్న ఉద్దేశమేనని మరో వాదన?



నీరులేని హంద్రీనీవా కాలువ దృశ్యం

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** హంద్రీనీవా కాలువకు నీటి విడుదలను శుక్రవారం నుండి నిలిపివేశారు. భారీ వర్షాల నేపథ్యంలో కాలువ పరిధిలో ప్రాజెక్టులు, జలాశయాలు నిండిపోవడంతోపాటు, కాలువ భద్రత దృష్ట్య ప్రభుత్వం ఆదేశాల మేరకు శ్రీశైలం డ్యామ్ నుండే నీటిని నిలిపివేసినట్లు సంబంధితశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే హంద్రీనీవా కాలువలో పారే ప్రతి నీటి బొట్టును కొనుకున్నట్లే అవుతుందని విద్యుత్ బిల్లులు విపరీతంగా పేరుకుపోతాయన్న ఆలోచనతోనే ఆర్థాంతరంగా నీటిని నిలిపివేసినట్లు అనధికారిక సమాచారం. ఇదిలా ఉండగా హంద్రీనీవా ద్వారా 10.11 టీఎంసీల నీరు ఉమ్మడి జిల్లాకు రాగా 9.8 టీఎంసీలను అనంతపురం జిల్లాకు వచ్చిందని అందులో 3 టీఎంసీల నీటిని జీడిపల్లి జలాశయం వరకు వినియోగించడం జరిగిందని మిగిలిన నీరు జీడిపల్లి దిగువన వినియోగం జరిగిందని అధికారులు చెబుతున్నారు. అయితే కాలువకు నీటిని నిలిపివేయడంతో ఏం జరిగిందో తెలియక రైతుల్లో ఆందోళన, అయోమయం మొదలైంది. నీటి విడుదలను మళ్లీ ఎప్పుడు పునరుద్దరిస్తారన్న విషయమై స్పష్టత కరువైంది. గత ఏడాది తరహాలోనే స్టాండింగ్ క్రాప్‌ను కాపాడుకోవడానికి హంద్రీనీవా నీటి కోసం మరో ఉద్యమం జరిగే అవకాశాలు లేకపోలేదని పరిశీలకులు చెబుతున్నారు.

# సూర్యగ్రహణం సందర్భంగా 25న శ్రీవారి ఆలయం మూసివేత

-26న ఉదయం తెరుస్తామన్న ఆలయ కార్యనిర్వహణ అధికారి

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** పాక్షిక సూర్యగ్రహణం సందర్భంగా ఈనెల 25న మంగళవారం ఉదయం 7 గంటలకు పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంను మూసివేయడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. మంగళవారం గ్రహణ స్పర్శ కాలం సాయంత్రం 5.11 గంటల నుండి గ్రహణ మోక్షకాలం 6.27 గంటల వరకు ఉంటుందన్నారు. గ్రహణం అనంతరం 26వ తేదీన బుధవారం ఉదయం 6 గంటలకు ఆలయాన్ని తెరిచి శుద్ధి కార్యక్రమాల అనంతరం శ్రీవారి దర్శనానికి భక్తులను అనుమతించడం జరుగుతుందని ఈఓ తెలిపారు.

# వైభవంగా శ్రీ లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం

-శ్రీ లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు



శ్రీవారి ప్రాకారోత్సవంలో పాల్గొన్న ఆలయ ఈఓ కె.విజయ్‌కుమార్

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం అశ్వీయుజ ద్వాదశి శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల పండువగా వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ్చన అనంతరం ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణలు నిర్వహించారు. వివిద ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు కొండపైన శ్రీవారిని కొండకింద శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి తలనీలాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకోగా భక్తులకు ప్రసాదం పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు గుండుస్వామి, బాలాజీచార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివరం చెరువు గండిని పూడ్చిన ఎన్ఆర్ఈజిఎస్ అధికారులు

**అమరాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** శివరం చెరువుకు గండి పడడంతో జాతీయ ఉపాధి సిబ్బంది గండి పూడ్చుటానికి శనివారం కృషి చేశారు. ఈసందర్భంగా ఎన్ఆర్ ఈజి ఎస్ సిబ్బందిని స్థానిక మండలెంపిపి కృష్ణమూర్తి, సర్పంచ్ చిత్తయ్య, నాయకులు అమ్రేష్‌బాబు తదితరులు ఎన్ఆర్ ఈజిఎస్ సిబ్బంది అభినందించారు. చెరువు గండి పూడ్చుటానికి కృషి చేయడం అభినందనీయంవన్నారు.



చెరువుమరువను పూడుస్తున్న దృశ్యం

# శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయ భూముల సర్వేకు శ్రీకారం

-రంగంలోకి దిగిన ఐదుగురు సభ్యులతో కూడిన సర్వే బృందం

-పర్యవేక్షించిన ఈఓ కె.విజయ్‌కుమార్, ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్



సర్వే బృందానికి రికార్డులు అప్పగించి చర్చిస్తున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయ భూముల సర్వే శనివారం ప్రారంభమైంది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ యం. అశోక్‌కుమార్, సభ్యుల ఆధ్వర్యంలో డివిజినల్ సర్వేయర్ సుబ్రమణ్యం, మండల సర్వేయర్ రత్నాకర్‌తో కూడిన ఐదుగురు సభ్యుల బృందం సర్వే చేపట్టింది. తొలుత సర్వే బృందం ఆలయానికి చేరుకొని ఈఓ కె.విజయ్‌కుమార్‌తో ప్రత్యేకంగా సమావేశమై భూములకు సంబంధించిన రికార్డులు, మ్యాప్ సేకరించి పలు అంశాలు చర్చించిన అనంతరం సర్వే మొదలు పెట్టారు. ఈ సందర్బంగా ఈఓ కె.విజయ్‌కుమార్ మాట్లాడుతూ సర్వే వేగంగా, పకడ్బందీగా పూర్తీ చేయించడం జరుగుతుందన్నారు. కాగా ఆలయానికి 2,139ఎకరాలమాన్యం భూములుఉన్నట్లు ఆలయ రికార్డులద్వారా తెలుస్తుండగా సర్వేపూర్తీఅయితే భూముల వాస్తవలెక్క తేలనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ముష్టూరు ఈడిగ బాబు, కొత్త సోమశేఖర్, నీలప్ప, నారాయణ, పాల్తూరు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మొదలైన ఆలయ భూముల సర్వే దృశ్యం

# గడిచిన 40 ఏళ్లలో జరగని అభివృద్ధిని రెండేళ్లల్లో చేశాం..!

-రెండేళ్లలో హుండీల ఆదాయం 1.43 కోట్ల రూపాయలు

-విలేఖరుల సమావేశంలో శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** సదాశివరాయలు హయాంలో నిర్మితమైన జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో గత 40 సంవత్సరాల కాలంలో జరుగనంత అభివృద్ధి కేవలం రెండేళ్లలో చేయగలిగామని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్ తెలిపారు. ప్రస్తుత ధర్మకర్తల మండలి పదవీ కాలం ముగిసిన క్రమంలో శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పలువురు కమిటీ సభ్యులతో కలిసి చేసిన అభివృద్ధిని ఆయన వివరించారు. ఆలయానికి 2,139 ఎకరాల భూమి ఉండగా ఆలయ చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన వారు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారన్నారు. 2021లో తొలిసారిగా అప్పటి అధికారుల సహకారంతో భూముల వేలాలు నిర్వహించడం ద్వారా 40 లక్షల రూపాయలు ఆదాయం ఆలయానికి సమకూరడంతోపాటు పాత కౌలు బకాయిలు వసూళయ్యాయన్నారు. వివిధ టెండర్లను పకడ్బందీగా నిర్వహించడం ద్వారా 50.43 లక్షలు, హుండీల ద్వారా 1,43,23,575 రూపాయల ఆదాయం ఈ రెండేళ్లలో ఆయానికి వచ్చిందని పేర్కొన్నారు. ఆలయ రథం శిధిలమైన దృష్ట్య నూతన రథం తయారు చేయించాలని నిర్ణయించగా ప్రభుత్వం 1.4 కోట్ల రూపాయల అంచనాలతో మంజూరు చేయగా అందులో సగం 70 లక్షల రూపాయలు భక్తుల నుండి, మరో 70 లక్షల రూపాయలు ఆలయ నిధులు వినియోగించుకోవాలని నిర్దేశించగా భక్తుల నుండి 75 లక్షల రూపాయలకుపైగా విరాళాలు సేకరించగలిగామన్నారు. అయితే ప్రస్తుతం అంచనా వేయం పెరిగి రథం తయారీ 2.4 కోట్ల రూపాయలకు చేరిందని అందుకు తగ్గట్టు కొత్త అంచనాలతో టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఉరవకొండ వైపునుంచి ఆలయానికి వచ్చే రోడ్డును 30 లక్షల రూపాయలతో నిర్మించడానికి జిల్లా పరిషత్ నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. క్షేత్రం భక్తుల కోసం పార్కు, గెస్ట్‌హౌస్ నిర్మించాలని పర్యాటక మంత్రి ఆర్.కె.రోజాను విన్నవించగా సానుకూలంగా స్పందించారన్నారు. ప్రధాన ఆలయం చుట్టూ ప్రహరీగోడ నిర్మాణానికి నిధులకై టీటీడీ ఛైర్మెన్ ఎస్.వి.సుబ్బారెడ్డికు విన్నవించడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఈడిగ బాబు, కొత్త సోమశేఖర్, నీలప్ప, నారాయణ, పాల్తూరు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనాల నిర్మాణాల్లో చివరి స్థానంలో ఉరవకొండ నియోజకవర్గం..!

-2019 నుండి పెండింగ్‌లోవున్న బిల్లులు రూ.120 కోట్లు చెల్లించాం-2022 మార్చి తరువాత అప్‌లోడ్ చేసిన బిల్లులు నవంబర్‌లో విడుదలవుతాయి-విలేఖరుల సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ వై.భాగ్యరాజ్



విలేఖరులతో మాట్లాడుతున్న పంచాయతీరాజ్ ఎస్ఈ వై.భాగ్యరాజ్

**ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** ప్రభుత్వ భవనాలైన గ్రామ, వార్డు సచివాలయాలు, ఆర్బీకేలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు తదితరాల నిర్మాణాల్లో ఉరవకొండ నియోజకవర్గం జిల్లాలోనే చివరి స్థానంలో ఉందని పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వై.భాగ్యరాజ్ తెలిపారు. శనివారం ఆయన ఉరవకొండకు వచ్చిన సందర్బంగా తనను కలిసిన విలేఖరులతో మాట్లాడారు. జిల్లాకు 469 గ్రామ, వార్డు సచివాలయాలు మంజూరుకాగా 279 నిర్మాణాలు పూర్తీ అయ్యాయని, ఆర్బీకేలు 410 మంజూరుకాగా 196 పూర్తీ అయ్యాయని, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లు 325కుగాను 128 పూర్తీ అయ్యాయన్నారు. అయితే ఉరవకొండ నియోజకవర్గంలో సచివాలయాలు 40శాతం, ఆర్బీకేలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లు 20శాతం చొప్పున మాత్రమే పూర్తీ అయ్యాయని వివరించారు. అయితే ప్రభుత్వం వీటన్నింటి పూర్తీకు రెండు నెలలు గడువివ్వగా నవంబర్‌కు సచివాలయాలు, ఆర్బీకేలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లు పూర్తీ చేయాల్సి ఉంటుందన్నారు.గత 2019 నుండి 2022 మార్చి వరకు పెండింగ్‌లోవున్న భవన నిర్మాణాలు, సీసీ, బీటీ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి 120 కోట్ల రూపాయల బిల్లులు చెల్లించడం జరిగిందన్నారు. మార్చి తరువాత అప్‌లోడ్ చేసిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని నవంబర్ 1లోగా భవనాలకు, రోడ్లకు సంబంధించి 34 కోట్ల రూపాయలు విడుదలవుతాయన్నారు. ప్రస్తుతం ఒక్కో సచివాలయానికి 40 లక్షలు, ఆర్బీకేకు 21.8 లక్షలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌కు 17.5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుండగా ముడిసరుకుల ధరలు పెరిగిన దృష్ట్య 10శాతం పెంచి అంచనాలను ఇవ్వడం జరుగుతోందన్నారు. కొత్తగా మండలానికి 6 చొప్పున డిజిటల్ లైబ్రరీలు ఇవ్వడం జరిగిందని ఎస్ఈ వై.భాగ్యరాజ్ వివరించారు.

## రామాలయం నిర్మాణానికి విరాళం



రామాలయం నిర్మాణానికి విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**తనకల్లు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి నందు నిర్మిస్తున్న శ్రీ సీతారామ ఆలయ నిర్మాణంకు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి రూ. 50వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మదుసూధన్‌రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ భర్త శివశంకర్, సర్పంచ్ శైలజ, ఎంపిటిసి శ్రీనివాసులు, ఎంపిడిఓ పూల నరసింహులు, సర్పంచ్‌లు నాగేంద్రబాబు, కృష్ణారెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, చిన్నపరెడ్డి, ఎంపిటిసిలు ఈశ్వరప్ప, హేమశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, టెంపుల్ డైరెక్టర్ రమేష్ నాయక్, అమూల్యనాథ్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, రాజారెడ్డి, కొండ మల్లికార్జున, మబ్బు అశోక్‌వర్ధన్‌రెడ్డి, నారాయణస్వామి, రమణారెడ్డి, రమణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ రామ్ దేశాయ్‌రెడ్డి, బాబాఫక్రుద్దీన్, పొలం సిద్దారెడ్డి, అయూబ్, ఆలీ, పవన్‌కుమార్ రెడ్డి, చంద్ర, తిమ్మయ్య, పెద్దన్న, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భారత్ జూడో పాదయాత్రకు సంఘీభావం



భారత్ జూడో పాదయాత్రకు బయల్దేరిన ఎంఆర్ అంజినప్ప, కార్యకర్తలు

**నల్లచెరువు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**
మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రకు సంఘీభావం తెలుపుతూ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుడి నుండి పాదయాత్ర చేపట్టి బస్టాండ్ కూడలిలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి వరకు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టి భారత్ జూడో యాత్ర విజయవంతంగా ముందుకు కొనసాగాలని ఆ దేవుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు ఆంజినేయులు కార్యకర్తలను పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రలో పాల్గొన్నారు.

## సద్దాం కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న టిడిపి నాయకులు

**నల్లచెరువు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కే.పూలకుంట గ్రామానికి చెందిన యువకుడు సద్దాం విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు నల్లచెరువు మండల టిడిపి యువనాయకులు లక్ష్మీపతినాయుడు ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి రూ. 5వేలు ఆర్థికసహాయం అందజేశారు. ఆ కుటుంబానికి టిడిపి పార్టీ తరుపున అన్ని విధాలా అండగా నిలబడతామని కందికుంట వెంకటప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోకన్వీనర్ యు.గంగాధర్, మండల టిడిపి నాయకులు మల్లికార్జుననాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సతీష్‌కు ఆర్థిక సహాయం



విరాళం అందజేస్తున్న ఉపాధ్యాయులు

**నల్లచెరువు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని శ్రీ ఎల్లమ్మకాలనీలో నివాసముంటున్న సతీష్ గత ఎనిమిది నెలల నుండి బోన్ క్యాన్సర్‌తో బాధపడుతుండటంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ వంతు సహాయంగా రూ. 25200 రూపాయలు ఆర్థిక సహాయంను సతీష్ తండ్రికి అందజేశారు. సతీష్ వైద్యం కోసం విజయవాడ ఆసుపత్రికి తీసుకుపోవడానికి రూ. 10లక్షలు దాకా ఖర్చు అవుతుందని, ప్రతి ఒక్క దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయం చేసి విద్యార్థి ఆరోగ్యం నయమై పూర్తి ఆరోగ్యంగా ఇంటికి రావాలని ప్రతి ఒక్కరూ సహకరించాలని ఉపాధ్యాయులు కోరారు.

## మీడియాను బహిష్కరించిన వైకాపా



మీడియా వారిని బయటకు పంపుతున్న దృశ్యం

**అమడగూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
ప్రజా సమస్యలను ప్రభుత్వ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళుతున్న మీడియాను కవర్ చేయకుండా అడ్డుపడడం సిగ్గుచేటంటూ పలువురు తప్పు బడుతున్నారు. మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరిదేవి కళ్యాణ మండపంలో శనివారం వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభమైన కొంత సమయానికి పులకుంటపల్లి గ్రామానికి చెందిన బుద్దల దామోదర్‌రెడ్డి పార్టీలో నాయకుల్లో మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి దృష్టికి తీసుకొస్తూ ఆవేశంగా మాట్లాడడం జరిగింది. దీంతో ప్యాతికేయులు న్యూస్ కవర్ చేస్తుండగా ఎమ్మెల్యే అనుచరులు, పోలీసులు మీకు ఎవరు చెప్పారు న్యూస్ కవర్ చేస్తున్నారు, మీరు ఫస్ట్ బయటకు వెళ్లిపోండని ఇది కేవలం కార్యకర్తల సమావేశం మీడియా సమావేశం కాదంటూ బయటకు నెట్టివేయడం జరిగింది. పాత్రికేయులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కార్యాలయం నుండి సమాచారం రావడంతో తాము వచ్చినా కూడా మీడియా మాకు అవసరం లేదని బయటకు తోసివేశారు. అదేవిధంగా మహమ్మదాబాద్‌లో జరిగిన గడపగడప కార్య క్రమంలో కూడా ప్రజా సమస్యలను పాత్రికేయులు కవర్ చేస్తుండగా ఎమ్మెల్యే అనుచరులు ఫోటోలో తీయవద్దంటూ ఘర్షణకు దిగిన దాఖలాలు వున్నాయి. మీడియాపై ఎమ్మెల్యే అనుచరులు బెదిరింపులకు దిగడం మీడియాకు స్వేచ్ఛ లేకుండా ఇలా చేయడం సరైందికాదంటూ పలువురు తప్పుబడుతున్నారు. ఇప్పటికైనా మీడియాపై బెదిరింపులు ఆపాలని పలువురు రాజకీయ మేధావులు సూచిస్తున్నారు.

## వడ్డెర్లను ఎస్‌టిలో చేర్చాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**అమడగూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన వైసిపి కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వడ్డెర్ల సంఘం నాయకులు వడ్డెర్లను ఎస్‌టిలో చేర్చాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య వచ్చి 70 సంవత్సరాలు పూర్తయినా వడ్డెర కులం వారికి తలరాత ఏమాత్రం మారలేదన్నారు. అభివృద్ధి కూడా చెందలేదని రాష్ట్రంలో అధిక జనాభా ఓటర్లు వున్న వడ్డెర కులస్తులను ఎస్‌టిలో చేర్చాలని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో వైసిపి స్టేట్ వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఉమారాజు, ఉపాధ్యక్షులు టైలర్ జయరామ్, డీలర్ చౌడప్ప, ఉత్తప్ప, అంజి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

**ముదిగుబ్బ, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఎస్.ఐ.

ప్రభుత్వం పోలీసు నియామకాల రిక్రూట్‌మెంట్ జరుపుతున్న నేపథ్యంలో ఈ నియామకాల కోసం ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తూ శిక్షణ ఇస్తున్నట్లు ఓబులేశ్వర డిఫెన్స్ అకాడమీవారు ఈ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు ఎస్ఐ హేమంత్‌కుమార్ తెలిపారు. పోలీసు రిక్రూట్‌మెంట్‌లో శిక్షణ పొందాలనుకునే వారు నవంబర్ 5లోగా తమ బయోడేటాతో పాటు 10, ఇంటర్ సర్టిఫికెట్లతో పాటు ఆధార్‌కార్డును పుటాగుళ్ల వద్ద వున్న ఆర్టీఓ కార్యాలయం వద్ద వున్న ఓబులేశ్వర డిఫెన్స్ అకాడమిలో అందచేయాలన్నారు. అర్హులైన వారికి పూర్తిగా మూడు నెలల పాటు ఉచితంగా అన్నిసదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఓబులేశ్వర డిఫెన్స్ అకాడమి చైర్మన్ ఓబులేసు పేర్కొన్నారు. ఈ అవకాశం కేవలం సత్యసాయి జిల్లా వారికి మాత్రమేనన్నారు. ఆకస్తిగల వారు సమాచారం కొరకు ముదిగుబ్బ ఎస్ఐ హేమాంత్‌కుమార్ సెల్ 9440901886కు సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.

## ఈ పంట నమోదును పరిశీలించిన అధికారులు

**అమడగూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



రైతులకు డ్రిప్ పరికరాలు అందచేసిన దృశ్యం

మండలంలోని జెకెపల్లి, మహమ్మదాబాద్ పంచాయతీల్లోని పంట పొలాలను శనివారం వ్యవసాయ సహాయ సంచాలకులు సత్య నారాయణ పరిశీలించారు. అదే విధంగా 2022 ఖరీఫ్ సంవత్సరానికి గాను జరిగిన ఈ పంట నమోదు ప్రక్రియ, ఈకెవైసి నమోదును క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. మహమ్మదాబాద్ సచివాలయంలో పంటల సాగు గురించి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంటల మార్పిడి, పంట నమోదు యొక్క ఆవశ్యకత గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా రైతులకు డ్రిప్ పరికరాలు సబ్సిడీ ద్వారా అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వీరజ్యోత్స్న, ఎఇఒ షరీఫ్, సర్పంచు ఆదినారాయణ, పంచాయతీ సెక్రటరీ, విఆర్ఓ సునియా, గ్రామ రైతులు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రౌండ్‌నట్ క్రాప్ కటింగ్ ఎక్స్‌పర్‌మెంట్స్

**గార్లదిన్నె, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

గార్లదిన్నె మండలంలో సిరివరం గ్రామంలో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. వర్షాధారపు వేరుశనగ పంట కోత ప్రయోగాలు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో రైతులు సుబ్బమ్మ, సంజీవరెడ్డి పొలాలోల చేపట్టడమైంది. సుబ్బమ్మపొలంలో ఒక ఎకరానికి 210 కెజిల దిగుబడి వచ్చినట్లు నమోదు చేయడమైంది, సంజీవరెడ్డి పొలంలో ఒక ఎకరాకు 250 కెజిల దిగుబడి నమోదైనట్లు ఎఇఓ పద్మప్రియ, ఎంపిఇఓ లలితలు తెలిపారు.

## ఆదర్శ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రెషర్స్‌డే

**అమడగూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినిలు

మండలంలోని గాజులపల్లి సమీపంలో వున్న ఆదర్శ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రెషర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం జూనియర్స్‌కు పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రకాష్‌నాయుడు మాట్లాడుతూ సీనియర్లు, జూనియర్లు స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటు చేసుకుని అన్ని విషయాలు పరస్పరం పంచుకుంటూ జీవితాన్ని సుఖమయంగా కొనసాగించుకోవాలన్నారు. ఇంటర్‌మీడియట్ స్థాయి నుండే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థుల ప్రవర్తన తల్లిదండ్రులు, స్నేహితుల ప్రభావం మీద ఆధారపడి వుంటుందన్నారు. కావునా విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత స్థాయిలో చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు డిజె నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హరిత, ప్రత్యూష, రాఘవేంద్ర, దినేష్‌చక్ర, అమృత, నాగరాజు, అసియాభాను, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం

**అమడగూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
మండలంలోని తుమ్మలకొండ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల అమావాస్య ఒకపొద్దు సందర్భంగా నాల్గవ శనివారం పురస్కరించుకుని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మోహన్ (టెంట్‌హౌస్ సప్లయర్స్) కుటుంబసభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమంతో పాటు తాగునీటి వసతిని ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపు 400 మంది అన్నప్రసాదం స్వీకరించినట్లు తుమ్మల కొండ దేవాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు చింతా శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అశ్వర్థకుమార్, ఈశ్వరయ్య, రామచంద్ర, చలపతి, శంకర, రామమోహన్, యోగి, పవన్, ధీరజ్, చంద్ర, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.



భక్తులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

## సెల్‌ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి



అంగన్‌వాడి కార్యకర్తలకు సెల్‌ఫోన్లు అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
అంగన్‌వాడి కేంద్రాల కొరకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన సెల్‌ఫోన్లను శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అంగన్‌వాడి కార్యకర్తలకు అందచేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే వారికి సెల్‌ఫోన్లు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పంపిన సెల్‌ఫోన్లను సద్వినియోగం చేసుకుంటూ విధులు సక్రమంగా నిర్వహించాలని ఎమ్మెల్యే వారికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్‌వాడి కేంద్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీమా చెక్కును అందచేసిన హర్షవర్ధన్‌రెడ్డి



చెక్కు అందచేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
పట్టణంలోని శ్రీనివాసపురంకు చెందిన సిద్దవటం లిఖిత్‌రెడ్డి అనే విద్యార్థి కుటుంబానికి మంజూరైన బీమా చెక్కును శనివారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అందచేశారు. లిఖిత్‌రెడ్డి ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందాడు. దీంతో విద్యార్థికి మంజూరైన బాలల బీమా చెక్కు మొత్తాన్ని హర్షవర్ధన్‌రెడ్డి విద్యార్థి ఇంటి వద్ద వెళ్లి కుటుంబసభ్యులకు అందచేశారు.

## ఎమ్మెల్యే తీర్పును హర్షించిన వైసిపి నాయకులు

**అమడగూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మండల కమిటీలో పంచాయతీకి ముగ్గుచు చొప్పన పది పంచాయతీల్లో 30 మంది సభ్యులు వుంటారని ఒకరు కన్వీనర్ మరో ఇద్దరు కో కన్వీనర్లుగా కొనసాగుతారని వారి నిర్ణయం ప్రకారమే మండల కన్వీనర్‌ను కొనసాగిస్తారని చెప్పిన ఎమ్మెల్యే తీరుకు మేమందరం హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతిస్తున్నామని మండల వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షులు ఎర్రగుండ్ల కొండారెడ్డి, ఎర్రగుండ్ల వాసుదేవరెడ్డి, ఎర్రగుండ్ల జనార్ధన్‌రెడ్డి, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి కౌన్సిలర్లు, మున్సిపల్ తాత్కాలిక ఉద్యోగి వేర్వేరుగా వినతిపత్రాలు అందజేత

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



వినతిపత్రం అందచేస్తున్న టిడిపి కౌన్సిలర్లు

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సంఘటనను పురస్కరించుకుని టిడిపి కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే తాత్కాలిక ఉద్యోగి సూర్యనారాయణరెడ్డిలు శనివారం కార్యాలయం మేనేజర్‌కు వేర్వేరుగా వినతి పత్రాలు అందచేశారు. ప్రజా సమస్యలకు సంబంధించి టిడిపి కౌన్సిలర్ జింకా లక్ష్మీదేవి శుక్రవారం మున్సిపల్ ఇన్‌చార్జ్ కమీషనర్ జబ్బార్‌మియాకు వినతిపత్రం అందచేసేందుకు వెళ్లగా అదే సమయంలో మున్సిపల్ కమీషనర్ చాంబర్‌లో ఉన్న తాత్కాలిక ఉద్యోగి జె.సి సూర్యనారాయణరెడ్డి తనను అడ్డుకోవడంతో పాటు పరుష పదజాలంతో దూషించారని ఆరోపిస్తూ తోటి టిడిపి కౌన్సిలర్లతో కలిసి పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో టిడిపి కౌన్సిలర్ జింకా లక్ష్మీదేవి తనను అకారణంగా దూషించి తన మనోభావాలు దెబ్బ తీసేలా వ్యాఖ్యానించారని శనివారం తాత్కాలిక ఉద్యోగి జె.సి సూర్యనారాయణరెడ్డి కొందరు మున్సిపల్ ఉద్యోగులతో కలిసి కార్యాలయం మేనేజర్ రాజేశ్వరికి వినతిపత్రం అందచేశారు. కాగా మున్సిపల్ కార్యాలయంలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్న జె.సి సూర్యనారాయణరెడ్డి తనకు కేటాయించిన విధులు నిర్వర్తించకుండా అధికారపార్టీ పేరు చెప్పుకుంటూ మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై పెత్తనం చెలాయిస్తున్నాడని ఇతనిపై తగిన చర్యలు తీసుకోవాలని టిడిపి కౌన్సిలర్లు మల్లికార్జున, విజయ్‌కుమార్, రాబర్ట్, జింకా లక్ష్మీదేవి, రేష్మ పర్వీన్, తదితరులు మేనేజర్ రాజేశ్వరికి వినతిపత్రం అందచేశారు. అదేవిధంగా వైసిపి కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్‌కి వినతిపత్రం అందచేశారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



విద్యార్థినీలతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

**నల్లమాడ అక్టోబర్ 22 ప్రభాతవార్త,**
పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని నల్లమాడ సీఐ నిరంజన్‌రెడ్డి కొనియాడారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక సీఐ కార్యాలయంలో సంస్మరణ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా అమరులైన పోలీసులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ఎస్సై వలీబాషా, సిబ్బంది, విద్యార్థినీలతో కలిసి పోలీస్‌స్టేషన్ నుండి బస్టాండ్ కూడలీ మీదుగా వైఎస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు హర్షనీయమన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు ఎనలేనివన్నారు. సమాజంలో విద్యార్థులు, యువత ఎంతో బాధ్యతయుతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సురేంద్ర, జమేదార్ శంకర్‌బాబు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లకు ఇరువైపులా చెట్లను సంరక్షించండి

**గార్లదిన్నె, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
గార్లదిన్నె మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉపాధిహామీ పథకంలో గ్రామీణ ప్రాంతాలలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు నాటినటువంటి వాటిని సంరక్షించి వాటికి కావాల్సినటువంటి నీటిని అందించి వాటిని సంరక్షించే విధ:గా చర్యలు చేపటేట పనిలో భాగంగా పలు గ్రామీణ ప్రాంతాలలో ఎంతో ఆహ్లాదకరంగా పలు మొక్కలను సంరక్షించినటువంటి బాధ్యతలు తీసుకున్న వారు ఎంతో బాధ్యతలతో సంరక్షించడం ఎంతో గర్వించ దగ్గ విషయమని ప్రతి ఒక్కరూ వారి గ్రామీణ పరిధిలో ఉన్నటువంటి రోడ్డుకిరువైపులా మొక్కలను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని తెలియజేశారు.

## క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జెఎన్‌టియు ప్రొఫెసర్ శశిధర్ పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు శనివారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, అధ్యాపకులు, కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చి సమాజానికి ఉపయోగపడాలన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. కరస్పాండెంట్ డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు ఇనోవేషన్ ఐడియాలతో సొంతంగా స్టాటప్ చేసుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇవి సుబ్బారెడ్డి, డిఒఎ నట రాజేశ్వర్‌రెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి యువకుల చేరిక



జనసేన పార్టీలో చేరిన వారితో కదిరి శ్రీకాంత్‌రెడ్డి

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
పెద్దవడుగూరు మండలం అప్పేచెర్ల గ్రామానికి చెందిన దూద్‌బాష, బాబా ఫక్రుద్దీన్, రాజేంద్ర, రాజు, హాజీ, రంగాలతో పాటు మరో 14 మంది యువకులు శనివారం తాడిపత్రి పట్టణ సమీపం పుట్లూరురోడ్డులోని ఆర్డీటి కాలనీ ఎదురుగా వున్న జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి సమక్షంలో జనసేనపార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ యువకుల కోసం, యువత భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యమని కార్యకర్తలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కందుర్తి నరసింహచారి, కిరణ్‌కుమార్, అయూబ్, రసూల్, మణికంఠ, కొండా శివ, రాహుల్, రాయలచెరువు శివ, సుదర్శన్, రమణ, చిరంజీవి, పాల్గొన్నారు.

## ద లోటస్ స్కూల్‌లో దీపావళి వేడుకలు

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



టపాసులు కాల్చుతున్న దృశ్యం

పట్టణంలోని సంజీవ నగర్ 5వరోడ్డులోని ద లోటస్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో దీపావళి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ ప్రవీణ, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ బాలు, అకడమిక్ డైరెక్టర్ సురేష్‌లు పాల్గొని దీపావళి యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు, పిల్లలు కలిసి బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాడిపత్రి నుండి అరుణాచలంకు బస్సు సర్వీసు

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
కార్తీకమాసం పురస్కరించుకుని తాడిపత్రి ఆర్టీసి డిపో నుండి అరుణాచలంకు బస్సు సర్వీసు నడుపుతున్నట్లు ఆర్టీసి డిఎం శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వీసు తాడిపత్రి డిపోలో 7వతేదీ రాత్రి 9 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 5 గంటలకు అరుణాచలం చేరుతుందన్నారు. తిరిగి ఇదే బస్సు 2 గంటలకు బయలుదేరి తాడిపత్రికి వస్తుందన్నారు. అరుణాచలం వెళ్లి రావడానికి పెద్దలకు 1430 రూపాయలు, పిల్లలకు 760 రూపాయలు ధర నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే కార్తీక మాసం శ్రీశైలంకు ప్రతి రోజు తాడిపత్రి నుండి ఉదయం 7 గంటలకు బస్సు సౌకర్యం వుంటుందన్నారు. అదేవిధంగా కార్తీకమాసంలో త్రిలింగ దర్శనం (యాగంటి, మహానంది, శ్రీశైలం) వెళ్లివచ్చుటకు బస్సులను అద్దెకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 25 నుండి ఆధార్‌మొబైల్ క్యాంపులు

**పుట్లూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
మండలంలోని గ్రామ సచివాలయాలు, పాఠశాలల్లో ఈ నెల 25వతేదీ నుండి 31వతేదీ వరకు జివిడబ్ల్యువి, విఎస్‌డబ్ల్యుఎస్ శాఖ ఆధ్వర్యంలో ఆధార్ మొబైల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ యోగానందరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా 25న మడుగుపల్లి, 26న కుమ్మనమల, 27న మడ్డిపల్లి, 28న కడవకల్లు, 29న శనగల గూడూరు, 31న కోమటికుంట్ల గ్రామాల్లో ఆధార్ మొబైల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావునా సచివాలయం సిబ్బంది సంబంధిత క్యాంపు విషయాన్ని గ్రామ ప్రజలకు తెలియచేయాలని ఆయన తెలియచేశారు.

## వృద్ధులకు అన్నదానం

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

పట్టణంలోని శ్రీరమణమహర్షి ఆశ్రమంలోని వృద్ధులకు ఏపి రజక సేవాసంఘం రాష్ట్ర కార్యదర్శి గూడూరు లక్ష్మీరంగయ్య శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీపావళి పండుగను పరస్కరించుకుని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## దీపకాంతులతో జిగేలుమన్న శ్రీ చైతన్య పాఠశాల

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**
దీపాల కాంతులతో కోర్టురోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాల జిగేలుమంది. దీపావళిని పురస్కరించుకుని పాఠశాలలో మట్టి దీపాలతో శోభాయమానంగా దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఏజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. దీపావళి పండుగ అంటే దీపాల వరుస, విజయానికి ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్‌లు అప్పలనాయుడు, రిషజల ఏఓ గోపాల్ ప్రైమరీ ఇన్‌చార్జ్‌లు నీరజ, భారతి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ కరుణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

దీపాలను వెలిగించిన దృశ్యం →



